
ఆంధ్రజ్యోతి
20 పేజీలు
సంగారెడ్డి
బుధవారం 16 ఆగస్టు 2017



గ్రామాలకు వెలుగులు

5

'గ్రామాలకు కొత్త వెలుగులు రానున్నాయి. మెరుగైన విద్యుత్ సరఫరాకు రూ.37 కోట్లు మంజూరయ్యాయి. ఆ నిధులతో గ్రామాల్లో విద్యుద్ధీకరణ, నాణ్యమైన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, కరెంటు వైర్ల కోసం వెచ్చించాం. ప్రజలను కరెంటు కష్టాల నుంచి దూరం చేస్తాం. మిషన్ భగీరథతో ఇంటింటికీ తాగునీటిని ఈ ఏడాది చివరిలోగా అందిస్తాం. మెరుగైన సేవల కల్పనకు పారదర్శకంగా పని చేస్తాం.'

- స్వాతంత్ర్య వేడుకల్లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీఆర్ మీనా

మెరుగైన కరెంటు సరఫరాకు రూ.37 కోట్లు

ఎస్సీల అభివృద్ధికి రూ.16 కోట్లు

జిల్లాకు 7 వేల డబుల్ ఇళ్లు మంజూరు

రూ.29 కోట్లతో 'నల్లవాగు' పునరుద్ధరణ

ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీఆర్ మీనా



సంగారెడ్డి పరేడ్ మైదానంలోని నృత్యం చేస్తున్న విద్యార్థిని



సంగారెడ్డి పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీఆర్ మీనా, కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్



జాతీయ పతాకానికి వందనం చేస్తున్న మీనా, కలెక్టర్, జేసీ

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, సంస్థల్లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

జిల్లా వ్యాప్తంగా మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సంగారెడ్డిలోని పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలతో పాటు ఇతర ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు, కార్యాలయాలు, స్కూళ్లలో ప్రజా ప్రతినిధులు, అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన సమర యోధులను స్మరించుకున్నారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ మిఠాయిలను పంచుకున్నారు. పరేడ్ మైదానంలో నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాళ్లు, ప్రభుత్వ శాఖల శకటాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. లోపలి పేజీల్లో...



జొన్నపంటలో అంతర పంటగా గంజాయిని సాగుచేసిన దృశ్యం (ఫైల్)

విస్తరిస్తున్న గంజాయి సాగు

- నాడు నిర్భయంగా.. నేడు గుట్టుగా పండిస్తున్న రైతులు
- చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్న ఎక్సైజ్, పోలీసు అధికారులు

5

సర్పంచ్ గుండమ్మ ఔదార్యం

- ఊరికి ఏడాది వరకు ఉచిత రేషన్
- అందుకు ముందస్తుగా లక్ష రూపాయల డీడీ అందజేత

మెయిన్‌లో...



రేషన్ డీలర్‌కు రూ.లక్ష డీడీని అందజేస్తున్న సర్పంచ్ గుండమ్మ



ఎంపీ కవిత, తదితరులు



గోల్కొండ కోటలో వేడుకకు హాజరైన ప్రముఖులు

జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్



రాజీవ్ శర్మ, సీపీ మహేందర్ రెడ్డి తదితరులు



వేదికపై ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో డీజీపీ అనురాగ్ శర్మ, చీఫ్ సెక్రటరీ ఎస్పీ సింగ్



జెండా ఊంచా రహే హమారా..

గోల్కొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

చారిత్రక గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు జెండావిష్కరణ చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు విభాగాల అధిపతులు ఈ వేడుకకు హాజరయ్యారు.







గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన పలు విభాగాల అధిపతులు, ఎంపీలు జితేందర్ రెడ్డి, కేశవరావు, కేంద్ర మంత్రి దత్తాత్రేయ తదితరులు



విశిష్ట సేవా పురస్కారాలు సాధించిన ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, ప్రవీణ్‌కుమార్, వాకాటి కరుణ, ఎండీ షఫీవుల్లా, ఇతర అధికారులు





ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్, ఘంటా చక్రపాణి తదితరులు

క్రిష్ణాపూర్‌లో జాతీయ జెండాకు అవమానం

• ఘర్షణలో తెగిన జెండా తాడు • పోలీసులకు ఫిర్యాదు

కల్హేర్: మండల పరిధిలోని క్రిష్ణాపూర్ గ్రామంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా జాతీయ జెండాకు అవమానం జరిగింది. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద పతకావిష్కరణ సందర్భంగా ఇరువర్గాల వారికి జరిగిన ఘర్షణలో జెండా తాడు తెగి పోవడంతో అపశ్రుతి చోటు చేసుకుంది. ఇరు వర్గాల వారు కల్హేర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పీఏసీఎస్ చైర్మన్ మహారెడ్డి ధరమ్‌పాల్‌రెడ్డి జెండా కార్యక్రమానికి హాజరుకాక పోవడంతో వైస్ చైర్మన్ రాములు జెండా ఎగుర వేయడానికి సిద్ధపడగా మరో వర్గం వారు ఆయన ఉపాధ్యక్షుడు కాదని ఆయనకు జెండా ఎగుర వేసే అర్హత లేదని అడ్డుకున్నారు. ఆయనకు బదులుగా కార్యదర్శి ఎగుర వేయాలని పట్టుబట్టారు. తనే ఉపాధ్యక్షుడనని తానే జెండా ఎగురవేస్తానని రాములు, కార్యదర్శి ఇరువురు జెండాను లాగడంతో జెండా తాడు తెగి జాతీయ పతాకం కింద పడుతుండగా ఇతరులు దానిని కింద పడకుండా పట్టుకున్నారు. ఈ గ్రామంలో టీడీపీ, టీఆర్ఎస్ పార్టీల వారు ప్రతి జెండా వందనానికి ఘర్షణ పడుతుండడం గమనార్హం.

పంట నష్టం చేసిన వారిపై ఫిర్యాదు



చాప్టా (కె)లో ధ్వంసమైన పత్తి పంట

కంగ్టి: పాత కక్షలను దృష్టిలో పెట్టుకుని ఏపుగా పెరిగిన పత్తి పంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం మండల పరిధిలోని చాప్టా(కె) గ్రామానికి చెందిన బాధితురాలు మహాదేవి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తిమ్మానగర్ గ్రామానికి చెందిన మాశెట్టి శంకర్, అతని సోదరుడు రాజు కలిసి వ్యవసాయ భూమి విషయంలో పాత కక్షలు దృష్టిలో ఉంచుకొని కష్టపడి సాగు చేసిన ఎకరా పత్తి పంటను పూర్తిగా పీకేశారని పేర్కొన్నారు. 60 రోజులుగా కంటికి రెప్పలా కాపాడుకొని ఏపుగా పెరిగిన పంటను నాశనం చేసిన వారిపై తగిన చర్య తీసుకుని న్యాయం చేయాలని కంగ్టి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

జీవితంపై విరక్తితో యువతి ఆత్మహత్య

కల్హేర్: జీవితంపై విరక్తి చెందిన యువతి చాకలి రాజమణి(25) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కల్హేర్ ఎస్‌ఐ ఏడుకొండలు మంగళవారం తెలిపాడు. కల్హేర్‌కు చెందిన చాకలి శంకర్ కూతురు అయిన రాజమణి చిన్నప్పుడు అగ్ని ప్రమాదంలో సగం తల వెంట్రుకలు కాలి పోవడంతో ఇక తనకు పెళ్లి ఎవరూ చేసుకోరనే బెంగతో సోమవారం రాత్రి ఇంట్లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన తెలిపారు. మృతురాలి తండ్రి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపాడు.

విశ్వశాంతికై నందీశ్వర్‌గౌడ్ పాదయాత్ర

పటాన్‌చెరు/జిన్నారం/గుమ్మడిదల: సమాజంలో శాంతి వెల్లివిరియాలని, అకాల మరణాలు జగరకుండా భగవంతుడి కృప ఉండాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు నందీశ్వర్‌గౌడ్ మంగళవారం పటాన్‌చెరు నుంచి బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయం వరకు పాదయాత్రను నిర్వహించారు. ఈ యాత్రలో ఆయనతో పాటు ఆయన సతీమణి సంధ్య, సుమారు ఐదు వందల మంది బీజేపీ కార్యకర్తలున్నారు. పటాన్‌చెరు జేపీ కాలనీ హనుమాన్ మందిరం నుంచి యాత్ర ప్రారంభమైంది. కార్యక్రమంలో బీజేపీ నాయకులు లక్ష్మణ్‌రావు, గంగురమేశ్, బుక్క వెంకటేశం, హన్మంత్‌చారి, రాజిరెడ్డి, శ్రీధర్, వీరశైవలింగాయత్ గౌరవ అధ్యక్షుడు ఎ.జగదీశ్, నాయకులు పడపతి వీరేశం, ఆకుల శంకరప్ప, వీరశెట్టి, కిరణ్‌కుమార్, ప్రభాకర్, బస్వరాజ్, సిద్ధప్ప, వీరన్న పాల్గొన్నారు.



పాదయాత్ర చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ దంపతులు

విషాదాన్ని నింపిన
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

• రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని దుర్మరణం



మృతి చెందిన విద్యార్థి సుమలత

అల్లాదుర్గం: ఆనందంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఇంటికి వెళుతున్న క్రమంలో వాహన రూపంలో మృత్యువు వెంటాడి చిన్నారిని బలికొంది. ఈ సంఘటన మంగళవారం అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ గ్రామం వద్ద చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన సుమలత(10) స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో ఐదో తరగతి చదువుతోంది. అయితే గ్రామంలో పలు చోట్ల నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంది. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న సంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు తన సోదరి సునిత తో వెళ్లింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ముగియ డంతో ఇంటికి బయలుదేరింది. ఈ క్రమంలో పాఠశాల సమీపంలో ఉన్న జాతీయ రహదారిని దాటుతుండగా జోగిపేట నుంచి అల్లాదుర్గం వైపు వెళుతు న్న కారు ఢీ కొట్టింది. దీంతో బాలికకు తీవ్రగాయాల య్యాయి. చిన్నారిని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. ఈ మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తన కూతురు ఎంతో ఉత్సాహంగా ఆడుతు, పాడుతు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని అదే ఉత్సాహంతో ఇంటికి తిరిగి వస్తుందని భావించామని కానీ కానరాని లోకానికి వెళుతుందని ఊహించలేక పోయామని తల్లిదండ్రులు బోరున విలపించారు. సుమలత మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

కేసీఆర్ హయాంలో అన్ని వర్గాలకు మేలు

• టీఆర్ఎస్ జిల్లా నాయకుడు గోవర్ధన్‌రెడ్డి



గొర్రెలను పంపిణీ చేస్తున్న గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల: టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు మేలు చేస్తూ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని టీఆర్ఎస్ జిల్లా నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కానుకుంట గ్రామంలో ప్రభుత్వం నుంచి గొల్లకుర్మలకు 104 యూనిట్లు 2,184 గొర్రెలు మంజూరు కాగా గోవర్ధన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తులను నమ్ముకున్న పేదలను ఆదుకోవాలన్న లక్ష్యంతో టీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు సురేందర్‌రెడ్డి, రేణుక, ఉప సర్పంచులు నరేందర్‌రెడ్డి, భార్గవ్‌చారి, మండల పార్టీ అధ్యక్షుడు కుమార్‌గౌడ్, యువత విభాగం అధ్యక్షుడు అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడు పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగ పర్చుకోవాలి

• రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మల్లెపల్లి సోమిరెడ్డి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శివానందం

రామచంద్రాపురం: వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగ పర్చుకోవాలని రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, తెల్లాపూర్ సర్పంచ్ మల్లెపల్లి సోమిరెడ్డి అన్నారు. మంగళవారం తెల్లాపూర్ గ్రామంలో మాక్స్ క్యూర్ ఆసుపత్రి మాదాపూర్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోగులకు బీపీ, షుగర్ వంటి వ్యాధులకు రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు గుండెకు సంబంధించి ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. గ్రామానికి చెందిన సుమారు 350 మంది రోగులు వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. మ్యాక్స్ క్యూర్ సంస్థను ఇతర కార్పొరేట్ సంస్థలు ఆదర్శంగా తీసుకుని వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం వైద్యులు డాక్టర్ శివానంద్, ఆసుపత్రి ఉపాధ్యక్షులు డాక్టర్ రంగారావు, జీఎం రవికుమార్, ఏజీఎం వెంకటరమణ, మేనేజర్ సతీష్‌చారి మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ కార్డు, తెల్ల రేషన్‌కార్డుపై రోగులకు ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు, శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఉపసర్పంచ్ రాగం దేవేందర్ యాదవ్, వార్డు సభ్యులు శ్రీపాల్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, జి.సాగర్, ప్రభాకర్‌యాదవ్, కృష్ణ, ఇంద్రారెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణలో అపశ్రుతి

మనోహరాబాద్(తూప్రాన్): మనోహరాబాద్ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. జాతీయ పతాకాన్ని తలకిందులుగా ఎగురవేశారు. సర్పంచ్ సంతోష జెండా ఆవిష్కరణ చేయగానే అక్కడున్న కొంత మంది సిబ్బంది జెండా తిరగబడి ఉండడం గుర్తించారు. ఈ విషయాన్ని సర్పంచ్‌కు తెలియజేశారు. వెంటనే సరిచేసి మరోసారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మనోహరాబాద్‌లోని జెడ్‌పీహెచ్ఎస్ చర్చి పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్న సిబ్బంది జాతీయ గీతం ఆలపించలేదు. జెండాను ఆవిష్కరించిన అనంతరం మా తెలుగు తల్లికి మల్లెపూదండ పాట పాడారు. జాతీయ గీతం పాడాలని స్థానికులు స్కూల్ నిర్వాహకులు కోరారు. కార్యక్రమం చివరలో పాడతామని సిబ్బంది చెప్పినట్లు తెలిసింది.

రాత్రిదాకా ఎగిరిన జెండా

దుబ్బాక: దుబ్బాక ఆర్అండ్‌బీ రహదారులు, భవనాలశాఖ ఉపకార్య నిర్వహణ ఇంజనీరింగ్ కార్యాలయం ఎదుట మంగళవారం రాత్రివరకూ జాతీయ జెండా ఎగిరింది.

సిద్దిపేటకు ఐఎస్‌వో గుర్తింపు స్వీకరణ

సిద్దిపేట మునిసిపాలిటీ: సిద్దిపేట పురపాలక సంఘానికి వచ్చిన ఐఎస్‌వో గుర్తింపు పత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదానం చేశారు. మంత్రి హరీశ్‌రావు, ఐఎస్‌వో ప్రతినిధి శివయ్య పాలక వర్గానికి గుర్తింపు పత్రాన్ని అందజేశారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్

ప్రాణమున్నంత వరకు ప్రజాసేవలోనే

- మాజీ మంత్రి, డీసీసీ అధ్యక్షురాలు సునీతారెడ్డి
- నర్సాపూర్‌లో లక్ష్మారెడ్డి 18వ వర్ధంతి



రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి సునీతారెడ్డి

నర్సాపూర్: రక్తదానం మరెందరికో ప్రాణదానమని, ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని మాజీ మంత్రి, డీసీసీ అధ్యక్షురాలు సునీతారెడ్డి అన్నారు. ఆమె భర్త లక్ష్మారెడ్డి 18వ వర్ధంతి సందర్భంగా నర్సాపూర్‌లోని లయన్స్ భవనంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ యూనిట్ రక్తం ఆపదలో ఉన్న నలుగురి ప్రాణాలను కాపాడుతుందన్నారు. తాను కూడా ప్రాణమున్నంత వరకు కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజాసేవ చేస్తానని సునీతారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా ప్రతినిధులు డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఆంజనేయులుగౌడ్, యూత్ కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, కొల్చారం జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నర్సాపూర్ సర్పంచ్ వెంకటరమణారావు, ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా, మాజీ ఎంపీపీలు లలిత, ఆంజనేయులు, యాదాగౌడ్, మండలాల అధ్యక్షులు మల్లేశం(నర్సాపూర్), ఎంసీ విఠల్(కౌడిపల్లి), నర్సింలు(వెల్దుర్తి), ఎంపీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, సురారం నర్సింలు, సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు మల్లేశంగౌడ్, భరత్‌గౌడ్, రాజేష్, సురేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్ల ప్రదానం

గత మార్చిలో పదో తరగతిలో నర్సాపూర్ నియోజకవర్గంలో టాపర్‌తో పాటు ఆయా మండలాల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మెడల్స్, సర్టిఫికెట్ల ప్రదానం, నగదు బహుమతిని అందజేశారు.

జేఏసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా అందోలు కృష్ణ



ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి: జేఏసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా జిల్లాకు చెందిన అందోలు కృష్ణను నియమించినట్టు జేఏసీ చైర్మన్ కోదండరాం మంగళవారం ప్రకటించారు. పుల్‌కల్ మండలం చక్రియాల సర్పంచ్‌గా ఉన్న అందోల్ కృష్ణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. తనను జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా నియమించినందుకు అందోలు కృష్ణ సంతోషం వ్యక్తం చేశారు. ఏ లక్ష్య సాధన కోసం తెలంగాణ ఏర్పాటైందో ఆ లక్ష్యాన్ని సాధించేందుకు కోదండరాం చేస్తున్న కృషికి సంపూర్ణ సహకారం అందిస్తానని కృష్ణ తెలిపారు.

చేనేత అభివృద్ధికి రూ.1200 కోట్లు

- రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ సుధారాణి

చేగుంట: చేనేత వృత్తులపై ఆధారపడిన వారి అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1200 కోట్లు కేటాయించినట్లు రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, టీఆర్ఎస్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గుండు సుధారాణి తెలిపారు. మెదక్ జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేగుంటలోని వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఉచిత పద్మశాలి వివాహ పరిచయ వేదికకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బంగారు తెలంగాణ సాధనలో సీఎం కేసీఆర్ ముందుండి అన్ని వర్గాలు, కులాలకు చేయూతనిస్తున్నారన్నారు. పద్మశాలి వివాహ వేదికను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ వేదికలో సుమారు 110 మంది గోత్రనామాలతో దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మ్యాడం బాబూరావు, కార్యవర్గ సభ్యుడు రాపోలు సుధాకర్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మ్యాకల జయరాములు, శ్రీనివాస్, బిక్షపతి, వెంకటేశ్, శ్రీరాములు, కిషన్, చేగుంట మాజీ సర్పంచ్ మ్యాకల నర్సింలు, పంచాక్షరి, స్వర్గం సిద్దిరాములు, వెంకటేశ్, వివిధ గ్రామాల పద్మశాలీలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.



ఉచిత వివాహ పరిచయ వేదికలో మాట్లాడుతున్న గుండు సుధారాణి

జగ్గారెడ్డీ.. దొంగ దీక్షలు మానుకో

- ప్రజలను తప్పుదోవ పట్టిస్తే పుట్టగతులుండవ్
- హంగామా కోసమే ఫ్లెక్సీలు, కరపత్రాలు
- టీఆర్ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు మురళీధర్‌యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎర్రగొల్ల మురళీధర్‌యాదవ్

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి పట్టణానికి మెడికల్ కళాశాల మంజూరు కోసం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చేపట్టిన దొంగ దీక్షను ప్రజలు గమనిస్తున్నారని టీఆర్ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎర్రగొల్ల మురళీధర్‌యాదవ్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ గెస్ట్‌హౌస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆందోళనలు, దొంగ దీక్షలతో సమస్యలు పరిష్కారం కావన్న విషయాన్ని జగ్గారెడ్డి గుర్తించాలని హితవు పలికారు. ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలను తప్పుదారి పట్టిస్తే పుట్టగతులుండవని హెచ్చరించారు. పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన జగ్గారెడ్డి 2013లో సంగారెడ్డికి మెడికల్ కాలేజీ మంజూరు చేయించాలని అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డికి దరఖాస్తు పెట్టుకోగా "ప్లీజ్ ఎగ్జామిన్" అని ఎండార్స్ చేశారని గుర్తు చేశారు. దరఖాస్తుపై "ప్లీజ్ ఎగ్జామిన్" అని ఎండార్స్ చేసినంత మాత్రాన జగారెడ్డి మెడికల్ కళాశాల సంగారెడ్డికి మంజూరైందని తెలపడం అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్నప్పటికీ ఆ కళాశాలను ఎందుకు సాధించలేక పోయిందని ఆయన ప్రశ్నించారు. పదేళ్లలో ముగ్గురు ముఖ్యమంత్రులను సంగారెడ్డికి తీసుకొచ్చిన జగ్గారెడ్డి మెడికల్ కాలేజీని మంజూరు చేయించకపోగా, టీఆర్ఎస్‌పై దుష్ప్రచారం చేయడం అవివేకమన్నారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకుని మెడికల్ కళాశాల మంజూరు చేయించాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి హరీశ్‌రావుకు గతంలోనే ప్రతిపాదనలు అందజేశారన్నారు. కళాశాల ఏర్పాటు గురించి ఎమ్మెల్యే ఏనాడూ పట్టించుకోలేదని జగ్గారెడ్డి ఆరోపించడం అర్థరహితమన్నారు. తెలంగాణ ద్రోహి జగ్గారెడ్డిని, 2014లో ప్రజలు ఓడించడంతో జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని మురళీధర్‌యాదవ్ విమర్శించారు. పండుగల పేరిట పట్టణంలో ఫ్లెక్సీలు, ఏర్పాటుచేసి కరపత్రాలు పంచుతూ హంగామా సృష్టించడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. పండుగలను ప్రజలు జరపుకుంటే తానే జరుపుతున్నట్టు ఫ్లెక్సీలు, కరపత్రాలు ద్వారా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న టీఆర్ఎస్ ప్రభుత్వం 2019లో మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. టీఆర్ఎస్‌ను విమర్శిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ఈ సమావేశంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌చారి, కంది మండల పార్టీ అధ్యక్షుడు చిల్వేరి ప్రభాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల నర్సింలు, ఏఎంసీ చైర్మన్ కొండల్‌రెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, మందుల శివలక్ష్మి, టీఆర్ఎస్ నాయకులు డాక్టర్ శ్రీహరి, కసిని విజయ్‌కుమార్, హరికిషన్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





సంగారెడ్డి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తున్న రెవెన్యూ శాఖ చీఫ్ సెక్రటరీ బీఆర్ మీనా, పక్కన కలెక్టర్ మాణిక్కరాజ్, అందోలు ఎమ్మెల్యే బాబుమోహన్, ఆయుధాల గురించి విద్యార్థులకు వివరిస్తున్న పోలీసులు - సంగారెడ్డి టౌన్

కలెక్టర్ మాణిక్కరాజ్ నివాసంలో తేనీటి విందు

సంగారెడ్డి అర్బన్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్ మంగళవారం సాయంత్రం తన నివాసంలో తేనీటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఆయా శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఇందులో భాగంగా శ్రీ వైష్ణవి స్కూల్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆహూతులను అలరించాయి. ఈ తేనీటి విందులో జిల్లా జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు, డీఆర్వో రఘురాంశర్మ, ట్రెయినీ అసిస్టెంట్ కలెక్టర్ జితేశ్ పటేల్, ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి రాంచందర్‌రావు, డీఆర్డీవో వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి శ్రీధర్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులను అధికారులు అభినందించారు.





కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్ నివాసంలో తేనీటి విందులో భాగంగా నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన, విందుకు హాజరైన అధికారులు

గ్రామాలకు కొత్త వెలుగులు


పతాకావిష్కరణ అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న మీనా, చిత్రంలో కలెక్టర్ మాణిక్కరాజ్

జిల్లాలో మెరుగైన కరెంటు సరఫరా

ఎస్సీల అభివృద్ధికి రూ.16 కోట్లు

జిల్లాకు 7 వేల డబుల్ ఇళ్లు మంజూరు

రూ.29 కోట్లతో 'నల్లవాగు' పునరుద్ధరణ

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీఆర్ మీనా

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి)

సంగారెడ్డి జిల్లాలో విద్యుత్ సరఫరా మెరుగుకు రూ.37కోట్లు మంజూరైనట్టు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీఆర్ మీనా తెలిపారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి పోలీస్ పరేడ్ మైదానంలో మంగళవారం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం చేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి మీనా ప్రసంగించారు. దీనదయాల్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన పథకం కింద గ్రామాల విద్యుద్దీకరణకు, సబ్ స్టేషన్లలో ట్రాన్స్‌ఫార్మర్లకు, విద్యుత్ లైన్ల స్థాయిని పెంచడానికి ఈ నిధులను వెచ్చించనున్నట్టు తెలిపారు. అందులో భాగంగా ఇప్పటికే 491 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 2110 కిలోల విద్యుత్ వైరు, 11 వేల స్తంభాలు ఇచ్చామన్నారు. విద్యుత్ రంగంలో తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన మార్పుల ఫలితంగా వ్యవసాయానికి పగటి పూటే 9 గంటల నాణ్యమైన కరెంట్‌ను సరఫరా చేస్తున్నట్టు వివరించారు. ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు కరీంనగర్, నల్లగొండ జిల్లాల్లో ప్రయోగాత్మకంగా వ్యవసాయానికి 24 గంటల పాటు సరఫరా చేస్తున్నామని మీనా తెలిపారు.

మిషన్ భగీరథ, కాకతీయతో...

జిల్లాలో మిషన్ భగీరథ పనులు శరవేగంగా సాగుతున్నాయని మీనా తెలిపారు. ఈ ఏడాది చివర్లోగా పైపులైన్ల ద్వారా స్వచ్ఛమైన నీటిని ఇంటింటికీ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటివరకు 1,537 కిలోమీటర్ల మేర పైపులైన్ పనులు పూర్తయ్యాయన్నారు. 951 ఆవాస ప్రాంతాలకుగానూ 172 ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేస్తున్నామన్నారు. మిషన్ కాకతీయ కింద 1,242 పనులకు రూ.370 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇందులో ఇప్పటివరకు 732 పనులు పూర్తయ్యాయన్నారు. సుమారు రూ.29 కోట్లతో నల్లవాగు ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు చేపట్టనున్నామన్నారు.

ఎస్సీల స్వయం ఉపాధికి రూ.16 కోట్లు

ఎస్సీ కార్యాచరణ ప్రణాళికతో జిల్లాలోని వెయ్యి మంది లబ్ధిదారులకు స్వయం ఉపాధి పథకాలను అందించేందుకు రూ.16కోట్లను మంజూరు చేసినట్టు బీఆర్ మీనా తెలిపారు. త్వరలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి, స్వయం ఉపాధి కల్పించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. అలాగే మైనార్టీల విద్యాభివృద్ధికి ఈ ఏడాది 12 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశామన్నారు. బ్యాంక్ లింకేజీ సబ్సిడీ పథకం కింద 358 మంది మైనార్టీ లబ్ధిదారులకు సుమారు రూ.3కోట్ల సబ్సిడీని మంజూరు చేశామన్నారు. బీసీ సంక్షేమంలో భాగంగా ప్రస్తుతం రామచంద్రాపురం, కోహీర్, అందోలులో బాలికల గురుకులాలు, సదాశివపేటలో బాలుర గురుకులాన్ని ప్రారంభించామని మీనా తెలిపారు.

జిల్లాకు 7 వేల 'డబుల్' ఇళ్లు

జిల్లాలో పేదల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు రెండు దశల్లో 7 వేల డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరయ్యాయని మీనా తెలిపారు. వీటిలో కొన్ని ఇళ్ల నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయన్నారు. జిల్లాలోని లక్షా 33వేల మందికి ఆసరా పింఛన్లను అందజేస్తున్నామన్నారు. ప్రస్తుతం 2,564 స్వయం సహాయ సంఘాలకు రూ.81కోట్ల బ్యాంక్ రుణాలను అందజేశామన్నారు. అలాగే స్త్రీ నిధి బ్యాంక్ ద్వారా 1,831 స్వయం సహాయ సంఘాలకు రూ.18కోట్లను మంజూరు చేయించినట్టు ఆయన చెప్పారు. జిల్లాలో 5,596మంది ఒంటరి మహిళలను గుర్తించి, ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున జీవన భృతిని అందజేస్తున్నట్టు మీన వివరించారు.

సంగారెడ్డి ఆసుపత్రిలో కార్డియాలజీ

సంగారెడ్డిలోని జిల్లా కేంద్ర ఆసుపత్రిలో కార్డియాలజీ, యూరాలజీ విభాగాల నిర్మాణాలు పూర్తయినట్టు మీన తెలిపారు. త్వరలోనే వీటిని ప్రారంభించి, వినియోగంలోకి తెస్తామన్నారు. తల్లీబిడ్డలకు ఉపయోగపడే 16 వస్తువులతో కూడిన ప్రత్యేక కిట్‌ను అందిస్తున్నామని, దీంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగిందన్నారు. జోగిపేట, నారాయణఖేడ్ ఆసుపత్రులను వంద పడకలకు విస్తరించి, కొత్త భవనాలను ప్రారంభించినట్టు ఆయన గుర్తు చేశారు.

జిల్లాలో 92లక్షల మొక్కలు నాటాం

తెలంగాణ నేలను పచ్చదనంతో నింపాలనే ఆశయం కోసం సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో మూడో విడతలో ఇప్పటివరకు 92లక్షల మొక్కలను నాటామని మీనా తెలిపారు. ఈ సవంత్సరం కోటి 50 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, త్వరలోనే లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు.

పాలీహౌస్‌కు 75 శాతం సబ్సిడీ

పాలీ హౌస్‌లో కూరగాయలు, పూలసాగు కోసం 75 శాతం సబ్సిడీని ఇస్తున్నట్టు మీనా తెలిపారు. ఇందులో భాగంగా చేపట్టే హరితగృహ నిర్మాణానికి 28ఎకరాలకు నిధులు మంజూరయ్యాయన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీలకు 5ఎకరాలకు 95 శాతం సబ్సిడీ నిధులను మంజూరు చేశామన్నారు. బిందు సేద్యం ద్వారా 5వేల మంది రైతులకు రూ.53 కోట్లు, తుంపరసేద్యం ద్వారా 809మంది రైతులకు కోటి 15 లక్షల విలువైన పరికరాలను అందజేశామని బీ.ఆర్ మీనా తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి, ఎమ్మెల్యేలు ప్రభాకర్, బాబు మోహన్, కలెక్టర్ మాణిక్కరాజ్, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


సంగారెడ్డి పరేడ్ మైదానంలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

ఘనంగా పరేడ్ గ్రౌండ్ ఉత్సవాలు

- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు
- ప్రత్యేక ఆకర్షణగా శకటాలు, స్టాళ్ల ప్రదర్శన

సంగారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పతాకావిష్కరణ అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకున్నారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. సంగారెడ్డిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, డెఫోడైల్స్ ఉన్నత పాఠశాల, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, జ్యోతిరావు పూలే, బీసీ గురుకుల పాఠశాలల, కొండాపూర్ కసూర్బా విద్యాలయం, కందిలోని కేశవరెడ్డి పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకుని, ఆహూతులను ఉత్తేజపరిచారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను సన్మానించారు.


పోలీసు శాఖ స్టాల్‌లో తుపాకులను పరిశీలిస్తున్న విద్యార్థులు

శకటాల ప్రదర్శన

ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలను ప్రదర్శించారు. అంతకుముందు నీటిపారుదల, మిషన్ కాకతీయ, డీఆర్‌డీఏ-డ్వామా, విద్యా శాఖ-సర్వశిక్ష అభియాన్, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, స్వచ్ఛభారత్, అటవీ, వ్యవసాయ శాఖ, 108, 102 (అమ్మఒడి), అగ్నిమాపక శాఖలతో పాటు వైద్య ఆరోగ్య శాఖలు శకటాలను ప్రదర్శించాయి.

స్టాళ్ల ఏర్పాటు

ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను రెవెన్యూ ముఖ్య కార్యదర్శి బీఆర్ మీనా, కలెక్టర్ మాణిక్యరాజ్ కన్నన్, జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులను అభినందించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆయుధాల ప్రదర్శన, డీపీఆర్‌వో ఆధ్వర్యంలో ఛాయ చిత్ర ప్రదర్శన, డీఆర్డీఏ, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పశుసంవర్ధక శాఖ, ఉద్యానవన, పట్టు, నీటి పారుదల, హరితహారం, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, ఎస్సీ, వికలాంగుల సంక్షేమం, వ్యవసాయ, అటవీ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లలో వారు చేపడుతున్న అభివృద్ధి పథకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రభాకర్, బాబుమోహన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి కళ్యాణ్ చక్రవర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, టీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు మురళీధర్‌యాదవ్ పాల్గొన్నారు.



స్వచ్ఛభారత్, పారిశుధ్యంపై ఏర్పాటైన మున్సిపల్ శాఖ శకటం

విస్తరిస్తున్న గంజాయి సాగు

- నాడు నిర్భయంగా, నేడు గుట్టుగా పంటలు
- పట్టించుకోని ఎక్సైజ్, పోలీసు అధికారులు


గంజాయి పంటను ధ్వంసం చేస్తున్న దృశ్యం (ఫైల్)

మనూరు: గంజాయి సాగు చాప కింద నీరులా విస్తరిస్తోంది. నిన్నమొన్నటి వరకు ఆ ఊసేలేని జిల్లాల్లో ఇటీవల రెండు చోట్ల అధికారులు దాడులు నిర్వహించడంతో మళ్లీ తెరపైకి వచ్చింది.

గంజాయి సాగుకు నారాయణఖేడ్ నియోజకవర్గం అడ్డాగా మారింది. ఇందులో మనూరు ఉమ్మడి మండలం గంజాయి సాగులో మొదటి స్థానం. పదేళ్ల క్రితం కర్ణాటక సరిహద్దులోని నాగల్‌గిద్ద మండలంలోని పలు గ్రామాల్లో, గిరిజన తండాల్లో నిర్భయంగా గంజాయిని సాగుచేసేవారు. అంతరాష్ట్ర స్మగ్లర్లు గంజాయి విత్తనాలను సరఫరాచేసి, అమాయక గిరిజనులకు మాయ మాటలు చెప్పి సాగు చేయించేవారు. మొక్కలు ఏపుగా పెరిగిన తరువాత స్మగ్లర్లే కిలో రూ.100నుంచి రూ.200 కొనుగోలు చేసేవారు. వారు అక్కడి నుంచి పక్క రాష్ట్రం కర్ణాటకకు తరలించి, అటు నుంచి హైదరాబాద్, పూణే తదితర ప్రాంతాలకు గుట్టుగా తరలించి సొమ్ము చేసుకునేవారు. అంతేకాకుండా మనూరు మండలంలో సాగుకు అనుకూలమైన భూములు లేకపోవడంతో మరో అవకాశం లేక గంజాయిని సాగు చేస్తున్నట్టు గిరిజనులు పేర్కొంటున్నారు. తండాల్లో, గ్రామాల్లో గంజాయి సాగుపై అధికారులకు సమాచారం అందడంతో ఆ ప్రాంతంలో వరుస దాడులు నిర్వహించారు. దీంతో గంజాయి సాగు తగ్గింది. ఈ రెండు మూడేళ్లలో గంజాయి నిర్మూలించినట్టు అధికారులు కూడా పేర్కొన్నారు. అయితే ఇటీవల ఎక్సైజ్, మనూరు పోలీసులు దాడులు నిర్వహించడంతో మళ్లీ గంజాయి సాగు తెరపైకి వచ్చింది. ఇటీవల గుట్టుగా గంజాయిని సాగు చేస్తున్నారు. గతంలో ఎవరూ ఇటుగా రాకపోవడంతో యథేచ్ఛగా గంజాయిని వేసేవారు. అయితే స్థానికంగా ఉపాధి లేకపోవడం, పంటలు పండకపోవడంతో అటుగా మొగ్గుచూపుతున్నట్టు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ విషయమై అధికారులు, నాయకులు స్పందించి స్థానికులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సాగు చేస్తే కఠిన చర్యలు

గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్, నాగల్‌గిద్ద ఎస్ఐలు గంగాధర్, ప్రదీప్ హెచ్చరించారు. వారు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ గంజాయి సాగుపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. పూర్తి స్థాయిలో నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గంజాయి సాగుపై నిఘాకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇదిలా ఉంటే గిరిజనులకు ఉపాధి కల్పించాలని బంజారా సేవాలాల్ సంఘ మండలాధ్యక్షుడు రాందాస్ రాథోడ్ కోరారు. స్థాని కంగా ఉపాధి లేక, పంటలు పండక గత్యంతరం లేకే గంజాయి సాగు చేసి జైలు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుచేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తే గంజాయి సాగు నిర్మూలించొచ్చని సూచించారు.

సినిమాలు

పటాన్‌చెరు	
ఎస్‌ఎస్‌వీ	జయ జానకి నాయక
రుక్మిణి	లై
రామచంద్రాపురం	
సంగీత	జయ జానకి నాయక
జ్యోతి	ఫిదా
సదాశివపేట	
జ్యోతి	ఫిదా
మహేశ్వరి	నేనే రాజు నేనే మంత్రి
బొల్లారం	
జ్యోతి	జయ జానకి నాయక
సంగారెడ్డి	
నటరాజ్	జయ జానకి నాయక
రుక్మిణి	ఫిదా
సితార	లై
జోగిపేట	
శ్రీవెంకటేశ్వర	జయ జానకి నాయక

మిత్ర-88 ఆధ్వర్యంలో పతకాల బహూకరణ



విద్యార్థికి బంగారు పతకాన్ని అందజేస్తున్న మిత్ర-88 సభ్యులు

జోగిపేట: జోగిపేటలోని బాలురోన్నత పాఠశాలలో 1988లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల బృందం 'మిత్ర-88' ఆధ్వర్యంలో మంగళవారం ఉత్తమ విద్యార్థులకు బంగారు, వెండి పతకాలతో పాటు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. మంగళవారం పాఠశాల ఆవరణలో మిత్ర-88 బృందం అధ్యక్షుడు హెచ్. రామాగౌడ్ ఆధ్వర్యంలో గత యేడాది పదో తరగతి పరీక్షల్లో అధిక మార్కులు పొందిన బండారు నరేంద్రకు సిరూరి విఠల్ స్మారకంగా శ్రీకాంత్ యాదవ్ బంగారు పతకాన్ని, రూ. 2 వేల నగదు, రెండో ర్యాంకు సాధించిన శివప్రసాద్‌కు కే. రమేశ్ స్మారకంగా ఆయన కుమారుడు జగన్నాథం వెండి పతకాన్ని, రూ. వేయి నగదు, రెండో స్థానంలోనే నిలిచిన మరో విద్యార్థి శివ కుమార్‌కు ఆకుల మాణెమ్మ స్మారకంగా డాక్టర్ ఆకుల వెంకటేశం వెండి పతకాన్ని, రూ. 1000 చొప్పున నగదును అందజేశారు. హెచ్.రామాగౌడ్ 20 కుర్చీలను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భిక్షపతి, మిత్ర-88 ఉపాధ్యక్షులు అల్లె మహావీర్, అశోక్, అల్లె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు నగదు పురస్కారం



నగదు పురస్కారాన్ని అందజేస్తున్న సర్పంచ్ శంకరయ్య

జోగిపేట: మండలంలోని డాకూరు పాఠశాలలోని ఇద్దరు ఉత్తమ విద్యార్థినులకు సర్పంచ్ ఆరెటిక్యాల శంకరయ్య మంగళవారం నగదు పురస్కారాలను అందజేశారు. పంద్రాగస్టు వేడుకలను పురస్కరించుకుని ఆయన 2016-17 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన ఏ.భూలక్ష్మి, ఏ. చంద్రకళకు తలా రూ. 5 వేల చొప్పున నగదును అందజేశారు. అలాగే జోగిపేట పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలోనూ మంగళవారం పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థినులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధాబాయి నగదు పురస్కారాను అందజేశారు. భవాని (తెలుగు), మౌనిక (ఇంగ్లిషు), నిషాత్ బేగం (ఉర్దూ)కు తలా రూ. వేయి చొప్పున రాధాబాయి నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రమేశ్ గౌడ్, ప్రధానోపాధ్యాయుడు శేరి నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ

హత్నూర: హత్నూర పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం పటాన్‌చెరు డీఎస్పీ సీతారం సందర్శించారు. అక్కడ రికార్డులను పరిశీలించి మండలంలో శాంతిభద్రతల పరిస్థితిపై ఎస్‌ఐ రాజేష్‌నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా పోలీస్‌స్టేషన్ ఆవరణలోని పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

చిన్నబోయిన పశువైద్యశాల

వట్‌పల్లి: స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేయడంలో జిల్లా కలెక్టర్‌తోపాటు జిల్లా యంత్రాంగం తలమునకలైంది. కానీ జిల్లా కలెక్టర్ ఆదేశాలు తమకేమి పట్టనట్లు వట్‌పల్లి పరిధిలోని దేవునూర్ గ్రామంలో పశువైద్యశాల అధికారుల నిర్వాకంతో మంగళవారం జాతీయ జెండా ఆవిష్కరణ జరగకపోవడంతో వైద్యశాల చిన్నబోయింది. ప్రతి నిత్యం వేలాది పశువులకు చికిత్సలు నిర్వహించే పశువైద్యశాలలోనే త్రివర్ణ పతాకానికి నోచుకోక గ్రామస్థులు అధికారుల తీరుపై అసంతృప్తి, ఆవేదన వెల్లడించారు.

ఘనంగా జెండా పండుగ







పటాన్‌చెరులో జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, జోగిపేటలో జెండాను ఎగురవేస్తున్న చైర్‌పర్సన్ కవిత సురేందర్ గౌడ్, పుల్కల్‌లో జెండాను ఎగురవేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి

పటాన్‌చెరు: 71వ స్వాతంత్ర వేడుకలను పటాన్‌చెరు పారిశ్రామిక వాడలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మైత్రీ మైదానంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించినందుకుగాను సిబ్బందికి ప్రశంసాపత్రాలు, బహూమతులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రూ.10,000, రూ.7,500, రూ.5,000ల చొప్పున, ఉత్తమ ప్రదర్శణకు గాను ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులకు రూ.10,000 నగదును ఎమ్మెల్యే అందజేశారు. జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో కార్పొరేటర్ శంకర్‌యాదవ్, స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ జీహెచ్‌ఎంసీ నాయకుడు మెట్టుకుమార్‌యాదవ్, బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌యాదవ్ తదితరులు జాతీయ జెండాను ఎగురవేశారు.

వట్‌పల్లిలో

వట్‌పల్లి: మండల పరిధిలోని గ్రామాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్వామి, ఏఎంసీ చైర్మన్ కమ్రుద్దీన్, ఏఎంసీ వైస్ చైర్మన్ అశోక్‌గౌడ్, మాజీ ఎంపీపీ విఠల్, టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరారెడ్డి, హెచ్‌ఎం బాలయ్య, సర్పంచ్ రుక్మిణిబాయి, ఎంపీటీసీ శివాజీరావు పాల్గొన్నారు.

పుల్కల్‌లో

పుల్‌కల్: మండల పరిషతు కార్యాలయంలో ఎంపీపీ రూపవెంకటరెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు సమ్మయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐ రాములు, కస్తూర్బా పాఠశాల వద్ద ప్రత్యేకాధికారి ఇందిర, ట్రాన్స్‌కో సెక్షన్ ఆఫీస్ వద్ద ఏఈఈ భాస్కర్, ఆదర్శ పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ జ్యోతిహెబ్సీబా, గురుకుల పాఠశాల వద్ద ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రమణయ్య, పుల్కల్ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ శివరాణిసిద్దయ్య, శివంపేట పీఏసీఎస్ వద్ద డీసీసీబీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, ముదిమాణిక్యం, పుల్కల్ సొసైటీ వద్ద చైర్మన్లు రమేశ్, వెంకటేశ్వర్‌రెడ్డి, శివంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మల్లేశ్వరీగోపాల్, సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ ఈశ్వర్‌ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఎన్‌సీసీ విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్ అందరిని ఆకట్టుకున్నది.

హత్నూరలో

హత్నూర: హత్నూర మండలంలోని ఆయా గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుండ్లమాచునూర్‌లో స్థానిక యువకులు ఏర్పాటు చేసిన 50మీటర్ల జాతీయ జెండాను విద్యార్థులు ఊరేగింపుగా తీసుకెళ్లారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రభావతి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రాజేష్‌నాయక్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ నీరుడి మల్లమ్మ, ఎంఆర్సీ భవనం వద్ద ఎంఈవో వెంకటేశ్వర్లు జాతీయ జెండా ఎగురవేశారు.

జోగిపేటలో

జోగిపేట: నగర పంచాయితీ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ కవితా సురేందర్ గౌడ్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ విజయలక్ష్మి, ఏఎంసీ కార్యాలయం వద్ద చైర్మన్ నాగభూషణం, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఆత్మ కమిటీ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, మున్సిఫ్ కోర్టు వద్ద మెజిస్ట్రేట్ స్వాతి రెడ్డి, తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దార్ నాగేశ్వర్ రావు, పోలీస్ స్టేషన్‌లో వెంకటయ్య, టీఆర్‌ఎస్ కార్యాలయం వద్ద పట్టణాధ్యక్షుడు వెంకటేశం, కాంగ్రెస్‌కార్యాలయం వద్ద గుర్రం సత్తయ్య జెండా ఎగురవేశారు.

రామచంద్రాపురంలో

రామచంద్రాపురం: రామచంద్రాపురం ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ ఎన్.యాదగిరియాదవ్, పట్టణంలోని ప్రధాన కూడళ్లల్లో కార్పొరేటర్లు వి.సింధూ ఆదర్శరెడ్డి, టి.అంజయ్యయాదవ్, తెల్లాపూర్, బండలగూడ, ఉస్మాన్‌నగర్, కొల్లూరు, ఈదులనాగులపల్లి, వెలిమెల గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు సోమిరెడ్డి, జయమ్మ, కల్పనశ్రీనివాస్, ఠాగూర్ భాష, లక్ష్మమ్మ, ఆగమయ్య, తెల్లాపూర్‌లో పీఏసీఎస్ చైర్మన్ మల్లెపల్లి బుచ్చిరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ ఎస్.రవికుమార్, ప్రధాన కూడళ్లల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సి.అంజిరెడ్డి, మహిళామోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోదావరి, కాంగ్రెస్ నాయకులు కాట శ్రీనివాస్‌గౌడ్, మల్లేశంగౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

జిన్నారంలో

జిన్నారం: మండల కేంద్రం జిన్నారంలో తహసీల్దార్ శివకుమార్, సీఐ వెంకటేశం, ఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాధారంలో అమర వీరుల స్తూపం వద్ద జెండాను ఆవిష్కరించారు. మండల యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో టెన్త్ మెరిట్ విద్యార్థులకు సన్మానం నిర్వహించారు.

గుమ్మడిదలలో

గుమ్మడిదల: గుమ్మడిదల మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గుమ్మడిదల కార్యాలయంలో సర్పంచ్ ఇందెల సురేందర్‌రెడ్డి, తహసీ ల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ గోపాల్, బొంత పల్లి పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ ప్రశాంత్ జాతీయ జెండా ఎగురవేశారు.



గుండ్లమాచునూర్‌లో భారీ జెండాతో విద్యార్థులు



జెండాను ఆవిష్కరిస్తున్న పీఏసీఎస్ చైర్మన్



జెండా వందనం చేస్తున్న తహసీల్దారు సమ్మయ్య



జెండాను ఆవిష్కరిస్తున కార్పొరేటర్ సింధూ



పటాన్‌చెరులో ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



జిన్నారంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

● ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సంగారెడ్డి అర్బన్: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సంగారెడ్డిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలు, పాఠశాలల్లో, అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ మాణిక్యరాజ్ కన్నన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఎంతో మంది త్యాగధనుల పోరాటాల ఫలితంగా భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ వాసం వెంకటేశ్వర్లు, ట్రైనీ కలెక్టర్ జితేష్ వి.పాటిల్, డీఆర్‌వో రఘురాంశర్మ తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డిలోని స్థానిక కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే చింతాప్రభాకర్, జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆవరణలో జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు, జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయికల్యాణ్‌చక్రవర్తి, బీజేపీ జిల్లా కార్యాలయం ఆవరణలో జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ఆవరణలో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు శశికళయాదవరెడ్డి, కొత్తబస్టాండ్ సమీపంలో టీజేఏసీ చైర్మన్ వై.అశోక్ కుమార్, జిల్లా కన్వీనర్ బీరయ్యయాదవ్, పోతిరెడ్డిపల్లి పరిధిలోని విద్యానగర్ సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఈ.ఆంథోనీరెడ్డి, శాంతినగర్ సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ప్రిన్సిపాల్ కరుణ కర్‌రెడ్డి, సెయింట్ ఆన్స్ పాఠశాలలో చైర్‌పర్సన్ కె.ఆంథోనమ్మ, కరస్పాండెంట్ ఆంథోనీరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చేసిన సంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అంజయ్యచారి, శ్రీనగర్‌లో కౌన్సిలర్ నాయికోటి రమేశ్, డీసీసీ బ్యాంక్ ప్రధాన కార్యాలయం వద్ద బ్యాంక్ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, కొత్త బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపురం జగన్, సీపీఐ జిల్లా కార్యాలయం ఆవరణలో జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాల్‌ద్దీన్,తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రిన్సిపల్ బి.రాజేంద్రకుమార్, స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి మురళీయాదవ్, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మీరవి, ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

సంగారెడ్డి మండలంలో

సంగారెడ్డి రూరల్: సంగారెడ్డి మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల్లో అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు. సంగారెడ్డి ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ బొంగ్ల బాలమణి, సంగారెడ్డి మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ సుమంగళి చంద్రశేఖర్, సంగారెడ్డి మండలంలోని కల్పగూర్, ఇర్గిపల్లి, చింతల్‌పల్లి, నాగాపూర్, ఫసల్‌వాది, ఇస్మాయిల్‌ఖాన్‌పేట తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు వనజాజనార్దన్, బుచ్చిరాములు, పావణి వెంకటేశ్, కటకం రాజు, పాయమ్మ, పూజ నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కొండాపూర్‌లో

కొండాపూర్: కొండాపూర్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను ప్రజాప్రతినిధులు, అధికారులు, యువజన సంఘాల నాయకులు, ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కొండాపూర్ ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ విఠల్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీశైలం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రేష్మాఅంజుమ్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ రఘు, ఆయా గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కందిలో

కంది: 71వ స్వాతంత్ర్య వేడుకలను కంది మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గోవర్ధన్, కంది పంచాయతీ కార్యాలయంతోపాటు మామిడిపల్లి, కౌలంపేట, కాశీపూర్, కలివేముల, ఆరుట్ల, బ్యాతోల్, చెర్యాల్, చెర్లగూడెం, చిద్రుప్ప, ఇంద్రకరణ్, ఎద్దుమైలారం, ఎర్దనూర్, జుల్కల్, మక్తఅల్లూర్, తోపుగొండ, ఉత్తర్‌పల్లి గ్రామాల్లో జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.

మునిపల్లిలో

మునిపల్లి: మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మంగళవారం నాడు 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మునిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పద్మావతి, విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ రాజ్‌కుమార్, బాలుర హాస్టల్ వద్ద వార్డెన్ గణేష్, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి, బుదేరా పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ కోటేశ్వర్‌రావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పెద్దగోప్లారం పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారుల ఆటాపాటలు చూపరులను ఆకట్టుకున్నాయి.

సదాశివపేటలో

సదాశివపేట/సదాశివపేట రూరల్: సదాశివపేట పట్టణం, మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో పాఠశాలలు, కళాశాలలు, వ్యాపార, వాణిజసంస్థల్లో, పరిశ్రమల్లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పట్నం విజయలక్ష్మీసుభాష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనిల్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కార్యాలయంలో చైర్‌పర్సన్ పబ్బతి లక్ష్మమ్మ, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్‌పర్సన్ రాధాబాయి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మునిపల్లి సత్యనారాయణ, టీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో గడీల సుధీర్‌రెడ్డి, కొత్తగొల్ల క్రిష్ణ, పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట చంద్రశేఖర్ జాతీయ జెండాలను ఎగుర వేసి గౌరవ వందనాలు సమర్పించారు. పట్టణంలోని 3వ వార్డు పరిధిలో గల ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు కౌన్సిలర్ వాణిఆనంద్ ఉచితంగా దుప్పట్లను, చద్దర్‌లను పంపిణీ చేశారు.



జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న జేసీ వెంకటేశ్వర్లు



సంగారెడ్డిలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



బీజేపీ జిల్లా కార్యాలయ ఆవరణలో జెండాను ఎగుర వేస్తున్న జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి







సదాశివపేటలో , సంగారెడ్డిలో జెండాను ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్లు పట్నం విజయలక్ష్మి, బొంగుల విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

మాజీ సైనికుడికి గౌరవ సన్మానం



ప్రభాకర్‌ను సన్మానిస్తున్న గ్రామస్థులు

కంది: ఆర్మీలో దేశ సేవ చేసి ఇటీవలే పదవీ విరమణ పొంది స్వగ్రామానికి వచ్చిన మాజీ సైనికుడికి గ్రామస్థులు గౌరవ సన్మానం చేశారు. కంది మండలం ఉత్తర్‌పల్లి గ్రామానికి చెందిన పూలెపల్లి ప్రభాకర్ గత నెల 31వ తేదీన ఆర్మీలో పదవీ విరమణ పొందిన సందర్భంగా ఉత్తర్‌పల్లిలో ఆగస్టు 15 సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన యువత, విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు మాణయ్య, సర్పంచ్ ప్రసాద్ ప్రభాకర్‌కు శాలువా కప్పి సన్మానించారు.

ప్రతిభావంతులకు బహుమతులు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న యోగేష్ త్యాగి

సంగారెడ్డి రూరల్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పోతిరెడ్డిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివిధ క్రీడల్లో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చాటి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పెప్సీ పరిశ్రమ ప్లాంట్ మేనేజర్ యోగేష్ త్యాగి మంగళవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమవంతు సహకారంగా పాఠశాల ప్రహరీ ఎత్తు పెంచేందుకు, రెండు మరుగుదొడ్లు నిర్మించేందుకు నిధులు అందజేసి సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుమంగళి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమృత్, పెప్సీ పరిశ్రమ షిప్పింగ్ మేనేజర్ ఆశిష్, సేఫ్టీ మేనేజర్ శ్రీనివాస్, చంద్రశేఖర్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

'కేజీబీవీ ఉద్యోగుల వేతనాలు పెంచాలి'

సంగారెడ్డి అర్బన్: కేజీబీవీ ఉద్యోగుల, టీచర్ల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి తెలిపారు. సంగారెడ్డిలోని స్థానిక కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేజీబీవీలో పని చేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు, బోధనేతర సిబ్బంది, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉద్యోగుల వేతనాలను పదో పీఆర్సీ ప్రకారం పెంచాలని డిమాండ్ చేశారు. ఈనెల 28న చేపట్టే ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉద్యోగులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఓడీఎఫ్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

● పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

సంగారెడ్డి రూరల్: కంది మండలం ఎద్దుమైలారం గ్రామంలోని ఆయుధ కర్మాగారం (ఓడీఎఫ్)లో సోమవారం రాత్రి నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులు కృష్ణుడు, సత్యభామ వేషధారణలు వేసి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, ఓడీఎఫ్ ఓబీసీ యూనియన్ అధ్యక్షుడు తాటిపల్లి పాండు, నాయకులు కే.ప్రభు, జి.రాములు, గంగయ్య, అనిల్, శ్రీనివాస్, గోపాల్, మహేందర్, మల్లేశం, నాగేందర్, మారుతి తదితరులు పాల్గొన్నారు.



కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రభాకర్

ఆంధ్రజ్యోతి
8
నారాయణఖేడ్
సంగారెడ్డి • బుధవారం 16 ఆగస్టు 2017
నారాయణఖేడ్ I మనూరు I కంగ్టి I కల్హేర్ I సిర్గాపూర్ I నాగల్‌గిద్ద

నారాయణఖేడ్ సినిమాలు

షెట్కార్‌సువర్ణ	జయ జానకి నాయక
వెంకటేశ్వర	లై
పెద్దశంకరంపేట	
లక్ష్మి	జయ జానకి నాయక

'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'



మార్కెట్ యార్డు ఆవరణలో మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, పక్కన మార్కెట్ కమిటీ చైర్మన్ బిడెకన్నె హన్మంతు

నారాయణఖేడ్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని స్థానిక ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మార్కెట్ యార్డు ఆవరణలో హరితహరం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు మన నేస్తాలు అన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటితే భావి తరాల వారికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బిడెకన్నెహన్మంతు, ఆత్మ చైర్మన్ దిలీప్, సర్పంచ్ అప్పారావుషెట్కార్, వైస్ చైర్మన్ బాసిత్, ఉప సర్పంచ్ నజీబ్, గోవింద్ యాదవ్, సంగప్ప, మూడ రాంచందర్, మారుతి ఉన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

కంగ్టి: మండల కేంద్రమైన కంగ్టిలోని సిద్ధేశ్వర ఆలయం వద్ద గల శనీశ్వరాలయంలో భిన్నమైన మంగళ గ్రహం (కుజ గ్రహం) విగ్రహ స్థానంలో నూతన విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ప్రముఖ న్యాయవాది జయప్రకాశ్‌తొత్లా సహకారంలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళ గ్రహాన్ని ప్రతిష్ఠాపన చేశారు. నవ గ్రాహాల్లో అనుకోకుండా ఒక గ్రహం భిన్నమైనందున అరిష్టం కలుగకుండా ప్రాణ ప్రతిష్ఠ చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాగన్న షెట్కార్, న్యాయవాది జయప్రకాశ్‌తోత్లా, దారం ప్రవీణ్‌కుమార్, వినోద్, బైరె బస్వరాజ్, విజయ్‌స్వామి, సంతోష్, నాగ్‌నాథ్ పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన కృష్ణమందిర్

నారాయణఖేడ్: నారాయణఖేడ్‌లో మంగళవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని రాధాకృష్ణ మందిర్‌లో ప్రత్యేక పూజలు అభిషేకం, హారతీ, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. జన్మాష్టమిని పురస్కరించుకుని ఆలయంలో మూల విరాట్‌లకు ప్రత్యేకంగా అలంకరణ నిర్వహించారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సెలవు కావడానికి తోడు శ్రావణ మాసం కావడంతో మందిరానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని విరామ వెటర్నిరీ సహాయకులు గంగారం కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

'క్రీడలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి'

నారాయణఖేడ్: క్రీడాలను ప్రతిఒక్కరూ ప్రొత్సహించాలని స్థానిక ఎంపీపీ సంజీవరెడ్డి కోరారు. మంగళవారం నారాయణఖేడ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో స్నేహ సంబంధాలు, దేశభక్తి పెంపొందుతాయన్నారు. టోర్నీలో పదకొండు జట్లు పాల్గొనడం అభినందనీయమన్నారు.

'విద్యార్థులు పోటీ తత్వంతో చదువుకోవాలి'



భారత్ గ్యాస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థినికి క్రీడా సామగ్రిని అందజేస్తున్న డీఎస్పీ యాదగిరి రాజు

నారాయణఖేడ్: విద్యార్థులు పోటీతత్వంతో చదువు కోవాలని డీఎస్పీ యాదగిరి రాజు కోరారు. మంగళవారం స్థానిక భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగుర వేసిన అనంతరం దాదాపు రెండువందల మందికి పైగా విద్యార్థులకు విద్యాసామగ్రిని డీఎస్పీ ద్వారా పంపిణీ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువును ఇష్టపడి చదవాలే తప్ప కష్టపడి చదవ రాదన్నారు. ఎవరైతే ఇష్టంతో చదువుతారో వారు ఉన్నత స్థానాలను అధిరోహిస్తారన్నారు.





నారాయణఖేడ్‌లో జాతీయ జెండాను ఎగుర వేసిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ఎంపీపీ సంజీవరెడ్డి

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







జాతీయ జెండాను ఎగుర వేసిన మాజీ ఎంపీ సురేశ్‌షెట్కార్, ఆర్డీవో కార్యాలయం వద్ద డీఏవో ఫాతిమా, పీఎస్ వద్ద జెండా ఎగుర వేసిన డీఎస్పీ యాదగిరి రాజు



జాతీయ జెండాను ఎగుర వేసి వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి



కంగ్టిలో విభిన్న వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు

నారాయణఖేడ్: ఖేడ్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ కార్యాలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి స్థానిక గాంధీ చౌక్, శివ్‌రావుషెట్కార్ చౌక్‌ల వద్ద మాజీ ఎంపీ సురేశ్‌షెట్కార్, టీడీపీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డిలు, ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ సంజీవరెడ్డి, గ్రామ పంచాయతీ వద్ద అప్పారావుషెట్కార్, రాజీవ్ చౌక్ వద్ద జీతేందర్‌నాథ్ షెట్కార్, జాతీయ జెండాలు ఎగురవేశారు. ఆర్డీవో కార్యాలయం వద్ద డీఏవో నఫీజ్ ఉన్నిసా పాతిమా, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ తారాసింగ్, పోలీస్ స్టేషన్ వద్ద డీఎస్పీ యాదగిరిరాజు, మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద చైర్మన్ బిడెకన్నె హన్మంతు, వైద్యశాల వద్ద ప్రహ్లాద్‌నాయక్, పీఏసీఎస్ వద్ద చైర్మన్ సంగారెడ్డి, వ్యవసాయ కార్యాలయం వద్ద ఆత్మ చైర్మన్ దిలీప్, బీజేపీ కార్యాలయం వద్ద జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ వెంకటేశం, అనురాధ కళాశాల వద్ద సుధాకర్ రెడి జాతీయ జెండాలు ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు దేశ భక్తి పాటలు పాడుకుంటూ నిర్వహించిన శోభయాత్ర పలువురిని ఆకట్టుకుంది.

మనూరులో

మనూరు: మండల కేంద్రమైన మనూరుతో పాటు వివిధ గ్రామాల్లో మంగళవారం ఘనంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వసంత్‌కుమార్, ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ అధ్యక్షురాలు లక్ష్మిగణపతి, ఎమ్మార్సీ వద్ద ఎంఈవో శ్రీనివాస్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో శ్రీనివాస్‌రెడ్డి, ఐకేపీ కార్యాలయం వద్ద ఏపీఎం టిక్యానాయక్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ నాగేశ్వర్ రావు, జూనియర్ కాలేజ్ కళాశాల వద్ద వృషికేశ్, హైస్కూల్ వద్ద హెచ్ఎం నారాయణ, గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ మారుతిరెడ్డి, ఎస్సీ వసతి గృహం వద్ద వార్డెన్ తుక్కారెడ్డిలతో పాటు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగుర వేశారు.

నాగల్‌గిద్దలో

నాగల్‌గిద్ద: తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కిషన్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐసందీప్, హైస్కూల్ వద్ద హెచ్ఎం భాస్కర్, ప్రాథమిక పాఠశాల వద్ద హెచ్ఎం అంజిరెడ్డి, మోర్గిమోడల్ వద్ద ప్రిన్సిపాల్ రమేశ్ జాతీయ జెండాను ఎగుర వేశారు.

సిర్గాపూర్‌లో

సిర్గాపూర్: సిర్గాపూర్ గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ మనీష్‌పాటిల్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ చంద్రకళ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మురళిమోహన్, హైస్కూల్ వద్ద హెచ్ఎం గురునాథ్, పశువైద్యశాలలో జెసీ క్రాంతి, వ్యవసాయ కార్యాలయం నందు ఏఈవో శశాంక్, కస్తూర్బా పాఠశాలలో ప్రిన్సిపాల్ లలిత, ప్రభుత్వ వైద్యశాలలో శాహిద్ లు పతాకావిష్కరణ చేశారు.

కంగ్టిలో

కంగ్టి: మండల కేంద్రమైన కంగ్టితో పాటు వివిధ గ్రామాల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రాజయ్య, మండల పరిషత్‌లో ఎంపీపీ రామారావు, సర్కిల్ కార్యాలయంలో సీఐ తిరుపతి యాదవ్, పీఎస్‌లో ఎస్ఐ నానునాయక్, క్రాంతి చౌక్‌లో కాశీనాథ్‌స్వామి, పీఏసీఎస్‌లో చైర్మన్ మనోజ్‌పాటిల్, గ్రామ పంచాయతీ వద్ద విఠల్‌జాదవ్, పీహెచ్‌సీలో డాక్టర్ ప్రశాంత, చాకలి ఐలమ్మ చౌక్ వద్ద అధ్యక్షుడు రాజ్‌కుమార్, ఎమ్మార్సీలో మల్లేశం, నవజ్యోతిలో క్రిష్ణ, రాజీవ్‌చౌక్‌లో మాజీ జడ్పీటీసీ సర్దార్, టీఆర్ఎస్ చౌక్‌లో పట్టణ అధ్యక్షుడు నాగభూషణంలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విశేషంగా ఆకట్టుకున్నారు. ప్రభాతసేరి ద్వారా శోభాయాత్ర నిర్వహిస్తూ డప్పుచప్పులతో కంగ్టిలో జాతీయ పతాకాలు ఎగుర వేసి మిఠాయిలు పంచి పెట్టారు.

కల్హేర్‌లో

కల్హేర్: కల్హేర్‌తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ అధ్యక్షురాలు జమునాబాయి, ఫత్తేపూర్ అమర వీరుల స్థూపం వద్ద జడ్పీటీసీ గుండుస్వప్న మోహన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎమ్మార్సీలో ఎంఈవో శంకర్ జెండాలు ఎగుర వేశారు.



కల్హేర్‌లో విద్యార్థుల భారీ ప్రభాత్ భేరి



'ఖేడ్' పట్టణంలో వేదిక వద్ద ప్రత్యేకంగా జాతీయ జెండాను పోలే విధంగా బ్యానర్‌ను ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల

జహీరాబాద్ సినిమాలు

మోహన్	ఫిదా
సినీమ్యాక్స్	నేనే రాజు, నేనే మంత్రి
అనురాగ్	జయ జానకి నాయక

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



నవభారత్ నిర్మాణం ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులతో అధికారులు

'నవభారత్‌కు ప్రతి ఒక్కరూ కృషిచేయాలి'

కోహీర్: నవభారత్ నిర్మాణం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని, అందుకు ప్రజాప్రతినిధులు తమవంతు సహకరించాలని మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ప్రజాప్రతినిధులతో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. నవభారత్ నిర్మాణంలో స్వచ్ఛభారత్, పేదరిక నిర్మూలన, అవినీతిరహిత భారత్, ఉగ్రవాదరహిత భారత్, మతతత్వరహిత భారత్, కులరహిత భారత్ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అనిత, ఎంపీడీవో భిక్షపతి, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు ఎస్‌కెజావిద్, ఈవోపీఆర్డీ శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు అశ్రఫ్‌అలీ, నాయకులు కలీం, షౌకత్, రఫీ పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు

కోహీర్: మండల పరిధిలోని బిలాల్‌పూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు చదువుల్లో ప్రతిభకనబర్చడంతో మంగళవారం 16మందికి స్వర్గీయ చర్ల రాంరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు నగదును అందజేశారు. ఒక్కొక్కరికి 1,500రూపాయల చొప్పున నగదు అందజేశారు. 6,7,8,9,10వ తరగతుల్లో చదువుతూ మంచి ప్రతిభకనబరుస్తున్న తరగతిలో ఇద్దరు చొప్పున విద్యార్థులకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశోక్, ఎంఈవో శంకర్, గ్రామ పెద్దలు చర్ల రత్నమ్మ, చర్ల అంజిరెడ్డి, చర్ల పాండురంగారెడ్డి, ఉపాధ్యాయులు వసంత్‌రాజ్, ఆంజనేయులు, మేనక పాల్గొన్నారు.

'విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలి'

జహీరాబాద్: జహీరాబాద్ మండలం దిడిగి గ్రామానికి చెందిన బాబుమియా మృతికి కారకులైన విద్యుత్ అధికారులపై కఠినచర్యలు తీసుకుని బాధితుడి కుటుంబానికి 10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు బి.రాంచందర్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల రోజుల్లో దిడిగి గ్రామంలోని ప్రజలకు వేలల్లో బిల్లులు ఎలా వస్తాయని ఆయన ప్రశ్నించారు. బాబుమియా మృతికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎండీ హర్షిత్, సలీమోద్దీన్, బీరన్న, ఎండీ ఫయ్యూం, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

విశ్రాంత సైనికుడికి సన్మానం



విశ్రాంత సైనికుడికి సన్మానం చేస్తున్న కౌన్సిలర్ నామరవికిరణ్‌గుప్త

జహీరాబాద్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని 14వ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ నామరవికిరణ్‌గుప్త విశ్రాంత సైనికుడు అయూబ్‌కు శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. 22సంవత్సరాల పాటు దేశరక్షణలో సేవలందించిన ఆయన చేసిన సేవలను కొనియడారు. ఈ సందర్భంగా అయూబ్ మాట్లాడుతూ దేశంకోసం సేవ చేయడం ఎంతో గర్వంగా ఉందని, తన కుమారుడిని కూడా దేశ సేవ చేయడానికి భారతదేశ సైనికుడిగా తయారు చేస్తానన్నారు. కార్యక్రమంలో రాజు, రమేశ్‌యాదవ్, నరేష్‌రెడ్డి, అక్షయదేశ్ పాండే, అంగన్‌వాడీ టీచర్ అనీత పాల్గొన్నారు.



ఆర్డీవో కార్యాలయం వద్ద జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న ఆర్డీవో అబ్దుల్‌అహ్మద్ తదితరులు



తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ బి.గీత



మున్సిపల్ కార్యాలయం వద్ద వందనం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ షబానాబేగం



ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ చిరంజీవిప్రసాద్



టీడీపీ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.నరోత్తం

జహీరాబాద్: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జహీరాబాద్ డివిజన్‌లోని కోహీర్, ఝరాసంగం, రాయికోడ్, న్యాల్‌కల్, మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాలతో పాటు జహీరాబాద్ పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ఆయా కార్యాలయాల వద్ద అధికారులు, నాయకులు జెండాలను ఎగురవేశారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు ఆర్డీవో అబ్దుల్ అహ్మద్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ గీత, మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ షబానాబేగం, మార్కెట్ కార్యాలయం వద్ద ఏఎంసీ చైర్మన్ లక్ష్మారెడ్డి, సీడీసీ కార్యాలయం వద్ద చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ చిరంజీవి ప్రసాద్, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో బస్వరాజ్, పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ నల్లమల రవి, వివిధ



రాయికోడ్‌లో వేసిన భారతదేశం చిత్రపటం

ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జెండాలను ఎగురవేశారు. అలాగే, వివిధ పార్టీల కార్యాలయాల వద్ద నియోజకవర్గ బాధ్యులు జెండాలను ఎగురవేశారు. టీడీపీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌చార్జి నరోత్తం, టీఆర్ఎస్ కార్యాలయం వద్ద మాణిక్‌రావు, బీజేపీ కార్యాలయం వద్ద పట్టణ బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్త, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కండెం నర్సిములు, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్‌సుభాశ్ జెండాలను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద ప్రిన్సిపాల్, పేరెంట్ కమిటీ సభ్యులు, యువజన సంఘాల కార్యాలయాల వద్ద సంఘాల సభ్యులు జెండాలను ఎగురవేశారు. దీంతో పాటు వివిధ ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించి బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

జెండా ఆవిష్కరణ వేడుకల్లో ఎమ్మెల్సీ

జహీరాబాద్ పట్టణంలో మంగళవారం నిర్వహించిన జెండావిష్కరణ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ సమైక్యత భావంతో మెలగాలన్నారు. అక్కడక్కడ నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, మున్సిపల్ కమిషనర్ జైత్‌రాం, ఎంపీడీవో రాములు, సీఐ నాగరాజ్, ఎస్ఐ రాజశేఖర్, ఎక్సైజ్ సీఐ అశోక్‌కుమార్, ఎంవీఐ యశ్వంత్‌కుమార్, కౌన్సిలర్లు, ఆయా పార్టీల నాయకులుపాల్గొన్నారు.

కోహీర్‌లో

కోహీర్: మంగళవారం మండల కేంద్రమైన కోహీర్‌తో పాటు మండల పరిధిలోని బిలాల్‌పూర్, మనియార్‌పల్లి, దిగ్వాల్, కవేలి, మాచిరెడ్డిపల్లి, పిచేరాగడి తదితర గ్రామాల్లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకలను నిర్వహించారు. కోహీర్‌లోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ అనిత, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కోహీర్ గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ హర్షియాకలీం, ప్రభుత్వ ఆస్పత్రి వద్ద డాక్టర్ శ్రీధర్, ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఆటపోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఝరాసంగంలో

ఝరాసంగం: ఝరాసంగంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సదానందం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ అధ్యక్షురాలు బొగ్గులసంగీత, సంగమేశ్వర్, విద్యుత్ ఉపకేంద్రం వల్ల ఏడీ గంగాధర్‌కిషన్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ లవకుమార్, గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ రుద్రప్పపాటిల్, బీసీ వసతి గృహం వద్ద వార్డెన్ రాథోడ్, ఎస్సీ వసతి గృహం వద్ద వార్డెన్ నాగేశ్వర్‌రావు మువ్వెన్నల జెండాను ఎగురవేశారు.

న్యాల్‌కల్‌లో

న్యాల్‌కల్: ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను



జహీరాబాద్ బీజేపీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలో పాల్గొన్న బీజేపీ నాయకులు



జహీరాబాద్ కాంగ్రెస్ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఎంపీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న ఎంపీపీ అధ్యక్షురాలు బొగ్గులసంగీత, తదితరులు



కుప్పానగర్ పాఠశాలలో విద్యార్థులు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు



కోహీర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్

ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలపై జెండాలను ఎగురవేశారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దశరథ్‌సింగ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షురాలు కమలాబాయిపాండురంగారావు పాటిల్, హద్నూర్ పోలీస్‌స్టేషన్‌లో జహీరాబాద్ రూరల్ సీఐ క్రిష్ణకిశోర్ జాతీయ జెండాలను ఎగురవేశారు.

రాయికోడ్‌లో

రాయికోడ్: తహసీల్దార్ కార్యాలయం తహసీల్దార్ బి.రత్నం, ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ అధ్యక్షుడు బి.వెంకట్‌రావు, ఐకేపీ కార్యాలయం వద్ద ఏపీఎం నర్సింలు, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో శ్రీనివాస్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ విశ్వనాథ్, సబ్‌స్టేషన్ వద్ద ఏఈ నారాయణరావు జాతీయ జెండాలను ఎగురవేశారు. ౧.


కలెక్టరేట్‌లో జెండా ఎగురవేసిన అనంతరం సెల్యూట్ చేస్తున్న అధికారులు


జిల్లా పరిషత్ ఆవరణలో జెండా ఎగురవేసిన అనంతరం సెల్యూట్ చేస్తున్న చైర్‌పర్సన్ రాజమణి, ఎమ్మెల్యే ప్రభాకర్, జడ్పీటీసీ సభ్యులు






పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ప్రదర్శించిన వివిధ శాఖల శకటాలు


వేడుకల్లో విద్యార్థుల ప్రదర్శన






భారతమాతకు జేజేలు







ముువ్వన్నెలు మురిసేలా..

ఘనంగా స్వాతంత్ర్య సంబరాలు

మువ్వన్నెలు మురిసేలా స్వాతంత్ర్య సంబరాలు అంబరాన్నంటాయి. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ అదనపు ప్రత్యేక కార్యదర్శి బీఆర్‌మీనా జెండా ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ విభాగాలు తమ పనితీరును వివరిస్తూ శకటాలను ప్రదర్శించాయి. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం తరపున స్వాతంత్ర సమరయోధుల కుటుంబీకులను ఘనంగా సన్మానించారు. కాగా, కలెక్టరేట్‌లో మాణిక్కరాజ్ కన్నన్ జెండాను ఎగురవేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో జేసీ వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్‌లో చైర్‌పర్సన్ రాజమణి జెండా ఎగురవేసి పండుగలా నిర్వహించారు.


కలాం స్ఫూర్తితో..






పరేడ్‌గ్రౌండ్‌లో స్వాతంత్ర్య వేడుకలను తిలకిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి, ఎంపీ ప్రభాకర్, ఎమ్మెల్యే ప్రభాకర్, ప్రభుత్వ అదనపు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీఆర్ మీనా, కలెక్టర్ మాణిక్కరాజ్, జేసీ వెంకటేశ్వర్లు, డీఆర్‌వో రఘురామ్‌శర్మ, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులను సన్మానిస్తున్న దృశ్యం

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా
F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C
అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

16	1	18	20	14	15	18	3	18	5	1	20	15	18
P	A	R	T	N	E	R	C	R	E	A	T	O	R
-1	+1	-2	+1	-3	+1	- 4	-1	+1	-2	+1	-3	+1	- 4
O	B	P	U	K	F	N	B	S	C	B	Q	P	N
15	2	16	21	11	6	14	2	19	3	2	17	16	4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాసారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ:

1	2	3	4	5	6	6	4	2	1	3	5
C	O	U	S	I	N	N	S	O	C	U	I
1	2	3	4	5	6	6	4	2	1	3	5
R	E	A	S	O	N	N	S	E	R	A	O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRP గా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: **ఎ**
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

19	13	9	12	5	12	1	21	7	8
S	M	I	L	E	L	A	U	G	H
+1	+2	+3	+4	+5	+1	+2	+3	+4	+5
T	O	L	P	J	M	C	X	K	M
20	15	12	16	10	13	3	24	11	13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

9	3	5	2	9	7
I	C	E	B	I	G
-1	-2	-3	-1	-2	-3
H	A	B	A	G	D
8	1	2	1	7	4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

20	1	2	12	5	3	8	1	9	18
T	A	B	L	E	C	H	A	I	R
+1	+3	+5	+7	+9	+1	+3	+5	+7	+9
U	D	G	S	N	D	K	F	P	A
21	4	7	19	14	4	11	6	16	27

గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: **సి**
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: **ఎ**
వివరణ: $11^2 + 11 = 121 + 11 = 132$ అలాగే $14^2 + 14 = 196 + 14 = 210$

3. **20:44:: 35: ----------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: **బి**
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: ---------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: **డి**
వివరణ: 5 ఘనం $5^3 - 5 = 125 - 5 = 120$ అలాగే $8^3 - 8 = 512 - 8 = 504$

5. **3:27 :: 5: ---------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: **బి**
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: **ఎ**
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే
L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: **డి**
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే
4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - **స్పోర్ట్స్ ట్రైనీల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయుల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూస్యూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడిబిఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమవేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం



కొమ్ము సుందర్‌రాజు


16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) అర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి
2) సి	10) బి	18) బి
3) సి	11) సి	19) డి
4) డి	12) డి	20) సి
5) ఎ	13) ఎ	21) ఎ
6) బి	14) సి	22) బి
7) సి	15) బి	23) సి
8) ఎ	16) ఎ	24) ఎ

25) డి	34) ఎ	43) ఎ
26) డి	35) బి	44) సి
27) సి	36) సి	45) ఎ
28) డి	37) డి	46) బి
29) ఎ	38) ఎ	47) బి
30) బి	39) ఎ	48) డి
31) సి	40) సి	49) డి
32) ఎ	41) డి	50) ఎ
33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంత మంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. “నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం” అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిట లాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND FOR FUN CAME CAN CAR AND ARE TOO WHAT

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

నవ్వుల్ నవ్వుల్

రాంబాబు : !!!!!!!

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!


మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

రంగులు వేయండి



దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేష 3. ఊయల
చెప్పగలరా? : వధువు

SUPERHIT.. నేడే చూడండి



PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00

PVR CINEMAS INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00

PVR CINEMAS CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25

PVR CINEMAS FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40

INOX GVK One Mall 10.05,1.10,4.10,7.15,10.20

INOX M.P. Mall - 9.50,12.50,4.20,7.20,10.20

BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40

Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10

ASIAN SPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15

ASIAN RADHIKA MOVIEPLEX 10.30,4.20,7.20,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40

Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15

MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15

ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25

GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20

SVC కరీంనగర్ - 11.15,7.40,10.25

S2 CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి:

జగదాంబ - ఘట్‌కేసర్ శ్రీప్రేమ - తుక్కుగూడ

కృష్ణ సినిమా - నాగారం సెలక్ట్ - మచ్చబొల్లారం

భూ రికార్డుల్లో సమూల మార్పులు

- సీఎం కేసీఆర్ సాహసోపేత నిర్ణయం
- దౌలాపూర్‌లో భూ రీసర్వే చరిత్రాత్మకం
- భూములకు కొత్త సర్వే నంబర్లు
- జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డి



దౌలాపూర్ గ్రామస్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రాంరెడ్డి

జగదేవ్‌పూర్: భూ రికార్డుల్లో సమూల మార్పులు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డి పేర్కొన్నారు. జగదేవ్‌పూర్ మండలంలోని దౌలాపూర్ గ్రామంలో జరుగుతున్న భూ రీ సర్వే పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. 1934-36కాలంలో భూములకు సంబంధించి సర్వే జరిగిందని, నాటి నుంచి నేటి వరకు సర్వే చేయకపోవడంతో రెవెన్యూ రికార్డులు, భూ హక్కు పత్రాలన్నీ తప్పుల తడకగా ఉన్నాయన్నారు. రికార్డులు ఒక విధంగా ఉండగా భూ కబ్జాలో మరొకరు ఉంటారని, ఇలా చాలా సమస్యలు తలెత్తుతున్నాయని, వీటి పరిష్కారం కోసం సీఎం కేసీఆర్ భూముల రీ సర్వేకు ఆదేశించి సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో మూడు గ్రామాల్లో రీ సర్వే జరుగుతుందని, దౌలాపూర్‌లో భూ రీ సర్వే పూర్తయితే చారిత్రాత్మకంగా నిలిచిపోతుందన్నారు. రీ సర్వేతో గ్రామంలోని సర్వే నంబర్లన్నీ మారిపోతాయని, పాత నంబర్లతో అనుబంధ సూచిక ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే పక్క పక్క గ్రామాల మధ్య శివారు వివాదం కూడా ఉండదని కలెక్టర్ పేర్కొన్నారు. రైతు ఇంటికి భూమి పత్రాలు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పని చేస్తుందని, పాస్‌పోర్ట్ ఎలాగైతే ఇంటికే వస్తుందో భూ పత్రాలు కూడా అలాగే వచ్చే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో ముత్యంరెడ్డి, స్పాషల్ టెక్నాలజీస్ ఎండీ అంబటి రాము, సర్పంచ్ రమ్యయేసు, డిప్యూటీ తహసీల్దార్ యతీశ్, గ్రామ నాయకులు వంటేరు శ్రీనివాస్‌రెడిఉన్నారు.

గ్రంథాలయానికి రూ. 25వేలు మంజూరు


దౌలాపూర్ గ్రామానికి వచ్చిన కలెక్టర్ వెంకట్రాంరెడ్డిని గ్రామ యువకులు గ్రంథాలయం మంజూరు చేయాలని కోరగా గ్రంథాలయ నిర్వాహణ కోసం రూ. 25వేలు మంజూరు చేశారు.

రైతు మార్కెట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి హరీశ్‌రావు

గజ్వేల్‌అర్బన్: రాష్ట్ర భారీనీటిపారుదలశాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ నగరపంచాయతీ పరిధిలోని పాతూర్ రోడ్‌లో ఇటీవల ప్రారంభించిన రైతు మార్కెట్‌ను మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిద్దిపేట నుంచి హైద్రాబాద్ వెళ్తున్న క్రమంలో రైతు మార్కెట్ వద్ద ఆగి మహిళా రైతులను సమస్యల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ఎండా, వానా తెలియడం లేదు సార్ అని మంత్రి హరీశ్‌రావుకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి హరీశ్‌రావు కూరగాయలు కొనడానికి వచ్చిన వినియోగదారులతో మాట్లాడి హైద్రాబాద్ బయలుదేరి వెళ్లారు.



రైతు మార్కెట్‌లో రైతులతో మాట్లాడుతున్న మంత్రి హరీశ్













ఉత్తమ అవార్డు గ్రహీతలు వీరే..

71వ స్వాతంత్ర్య వేడుకల్లో ఉద్యోగులకు అవార్డులు ప్రదానం చేసిన రెవెన్యూ శాఖ చీఫ్ సెక్రటరి బీఆర్ మీనా



సంగారెడ్డి టౌన్ : జిల్లాలో ఉత్తమ సేవలందించిన వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రెవెన్యూ శాఖ చీఫ్ సెక్రటరీ బీఆర్ మీనా మంగళవారం ప్రశంసా పత్రాలను అందజేశారు. సంగారెడ్డిలోని పోలీసు పరేడ్ మైదానంలో వేడుకల్లో బీఆర్ మీనా, కలెక్టర్ మాణిక్యరాజ్ కన్నన్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఎర్రగొల్ల రాజమణిమురళీధర్‌యాదవ్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, బాబుమోహన్ పాల్గొన్నారు. 2016-17 సంవత్సరానికి ఉత్తమ సేవలందించిన ఆయా శాఖల ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. జిల్లాలో ఉత్తమ సేవలందుకున్న వారిలో జేసీ వాసం వెంకటేశ్వర్లు, డిఆర్‌వో రఘురామ్ శర్మ, డీపీఆర్‌వో యామిని, జిల్లా కో ఆప రేటివ్ అధికారి రాములు, జిల్లా ఫారెస్ట్ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో డి. శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు. కలెక్టరేట్ ఏవో కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్లు గుండె రావు, ప్రభాకర్, నాయబ్ తహశీల్దార్ సయ్యద్ ఉమర్ పాష, సీనియర్ అసిస్టెంట్లు స్వరూప, శ్రీనివాస రాజు, కె.ప్రభాకర్, ఆఫీస్ సబార్డినేట్ కృష్ణ ఉన్నారు.

తహసీల్దార్లు

విజయ్‌కుమార్, గోవర్ధన్, శ్రీశైలం, అనిల్, ఎన్‌వై గిరి, మహిపాల్‌రెడ్డి, పద్మావతి, శివకుమార్, గోపాల్, సమ్మయ్య, నాగేశ్వర్ రావు, స్వామి, ప్రభావతి, గీత, రాధాబాయి, దశరథ్ సింగ్, సదానందం, ప్రవీణ్‌కుమార్, రత్నం, తారాసింగ్, రాజయ్య, విజయ్‌కుమార్, చంద్రకళ, వసంత్‌కుమార్, కిషన్ సింగ్ ఉన్నారు.

పోలీసు విభాగం

నరేందర్ (సీఐ సంగారెడ్డి రూరల్), ప్రవీణ్‌కుమార్ రెడ్డి (కోహీర్ ఎస్ఐ), చంద్రశేఖర్ (పోలీస్ కానిస్టేబుల్), బుచ్చయ్య (పోలీస్ కానిస్టేబుల్), విఠల్ (ఎస్ఐ డిటిసి), డానియల్ (ఆర్ఎస్ఐ), భూమయ్య (హెడ్ కానిస్టేబుల్), ఈడీ సజ్జు (పోలీస్ కానిస్టేబుల్), వి.శివకుమార్ (పోలీస్ కానిస్టేబుల్), బత్తుల చంద్ర శేఖర్ (ఏఎస్ఐ కమ్యూనికేషన్), అనురాధ (సీనియర్ అసిస్టెంట్) ఉన్నారు.

రెవెన్యూ విభాగం

వీఆర్వోలు : బాల్‌రాజ్, శ్రీనివాస్, గణేశ్, నర్సింలు, నరేశ్, సంతోష్, శ్రీరాములు, సిద్దిరామిరెడ్డి, అంజయ్య, లక్ష్మి, విజయ్‌కుమార్, నాగరాజు, చంద్రశేఖర్, మాధవ రెడ్డిలతో పాటు ఫారెస్ట్, వైద్య ఆరోగ్య, డిఆర్‌డిఎ, డ్వామా, డీపీవో, వ్యవసాయ, హార్టీకల్చర్, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, సంక్షేమ శాఖలకు చెందిన 113 మంది ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.





ఎంతెత్తయినా ఎక్కుతా!

- నాగల్‌గిద్దలో బంగ్లాపై ఎగబాకుతున్న మర్రి చెట్టు
- ప్రమాదకరంగా పశువైద్యశాల

బంగ్లా ఎక్కిన మర్రి చెట్టు అంటే ఆశ్చర్య పోతున్నారు కదూ.. అవునండి నిజమే. మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని పశువైద్యశాల బంగ్లాపై మర్రి వృక్షం పెరుగుతూనే ఉంది. ఈ చెట్టు రోజురోజుకు అంతకంతకూ గోడలకు ఎగబాకుతుండడంతో దీని వేర్లు కిందకు దిగి, గోడలన్నీ బీటలు వారి భవనం ప్రమాదకరంగా మారింది. వానలు కురిస్తే నీరు చేరి కార్యాలయం తడిసి ముద్దవుతుంది.

- మనూరు/నాగల్‌గిద్ద

